ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.16.02.25 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని వారికి నేటి నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది.
2. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
4. సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ధ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర ఈ రోజు ప్రారంభమవుతోంది.

-----------------------------

**కులగణన**

తెలంగాణలో ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని వారికి నేటి నుంచి 28వ తేదీ వరకు మరో అకాశం కల్పించారు. 040-21111111 నెంబర్ కు ఫోన్ చేస్తే అధికారులు ఇళ్లకు వచ్చి వివరాలు తీసుకుంటారని ప్రభుత్వం తెలిపింది. అలాగే ఎంపీడీవో, వార్డు కార్యాలయాల్లో కూడా వివరాలు నమోదు చేయవచ్చని

పేర్కొంది. వెబ్ సైట్ లో సర్వే ఫారం నింపడం ద్వారా కూడా సర్వేలో పాల్గొనే అకాశం కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది.

**డెస్క్**

-------------------------

**ఇందిరమ్మ ఇళ్లు**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గృహ నిర్మాణ శాఖకు సూచించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్ నగర్ నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని ఆయన నిన్న హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.

**డెస్క్**

------------------

**కిషన్ రెడ్డి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హన్మకొండలో మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని అధికారం నుంచి దించేందుకు పదేళ్లు పట్టిందని, అయితే కాంగ్రెస్ పార్టీని అధికారంలో నుంచి దించడానికి అంత సమయం పట్టదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి వారం వారం ఢిల్లీలో హాజరు వేయించుకుంటున్నారని, ప్రధానమంత్రిని, కేంద్రాన్ని విమర్శించినంత మాత్రాన వైఫల్యాల నుంచి తప్పించుకోలేరని అన్నారు.

------------**BYTE**---------------

**(PTC-WGL)**

--------------------------

**కృష్ణవేణి**

పాతతరం నటి, నిర్మాత కృష్ణవేణి ఈ ఉదయం హైదరాబాద్ లో మృతి చెందారు. ఆమె వయసు 102 సంవత్సరాలు. 'దక్షయజ్ఞం', 'జీవన జ్యోతి', 'భీష్మ', 'గొల్లభామ', 'ఆహుతి' వంటి చిత్రాల్లో నటించిన ఆమె తన భర్తకు చెందిన శోభనాచల స్టూడియోస్ సారథ్యంలో పలు సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. 'మనదేశం' చిత్ర నిర్మాతగా ఆమె ఎన్ టి ఆర్ ను చిత్ర పరిశ్రమకు పరిచయం చేయడంతో పాటు అందులో ఎన్టీఆర్‌కు జంటగా నటించారు.

**(DESK)**

------------------------

**తొక్కిసలాట- బండి**

ఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాట పట్ల కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని

ఆకాంక్షించారు.

**(PTC-KNR)**

---------------------

**కేటీఆర్ ఢిల్లీ**

ఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాట ఘటనపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు విచారం వ్యక్తం చేశారు. న్యూఢిల్లీ వంటి ప్రధాన రైల్వే స్టేషన్లలో రద్దీ నియంత్రణకు మెరుగైన వ్యవస్థ అవసరమని ఆయన పేర్కొన్నారు.

**డెస్క్**

--------------------------

**డీఎస్సీ 2008**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన డీఎస్సీ 2008లో నష్టపోయిన అభ్యర్థులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి కాంట్రాక్టు పద్ధతిన 30 వేల 40 రూపాయల గౌరవ వేతనం అందజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1382 మంది అభ్యర్థులను గుర్తించారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 17 మంది అభ్యర్థులకు కాంట్రాక్ట్ టీచర్లుగా నియామక పత్రాలు అంద చేసినట్టు చెప్పారు. మొత్తం 20 మంది అభ్యర్థులు ఎంపిక కాగా, 17 మంది మాత్రం హాజరయ్యారని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలో డీఎస్సీ-2008 లో నష్టపోయిన

బీఈడీ అభ్యర్థులు 67 మందికి కాంట్రాక్టు పద్ధతిన టీచర్ ఉద్యోగాలు ఇచ్చారు. అభ్యర్థులు రేపు సంబంధిత మండల విద్యాధికారులకు, ఫిజికల్ ఫిట్నెస్, 100 రూపాయల బాండ్ పేపర్ పై నిర్ణీత ఒప్పంద పత్రం అందజేసి విధుల్లో చేరాల్సి ఉంటుంది.

**(PTCs)**

---------------------------

**వయోవృద్ధులు సిరిసిల్ల**

వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసే వారి పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం తెలిపారు. వయోవృద్ధుల కోసం ఆర్డీవో ఆధ్వర్యంలో ట్రిబ్యూనల్ ఏర్పాటు చేశామని, వయోవృద్ధులు తమ పిటిషన్లను ఆన్ లైన్ ద్వారా అందించవచ్చని లక్ష్మిరాజం ఆకాశవాణికి చెప్పారు.

----------------**బైట్**---------------

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల**

----------------------------

**పెద్దగట్టు జాతర**

సూర్యాపేట జిల్లా చివ్వేంళ మండలం దురాజ్ పల్లిలోని ప్రసిద్ధ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర ఈ రోజు ప్రారంభమవుతుంది. దేవాదాయ శాఖ

ఆధ్వర్యంలో రెండేళ్లకొసారి ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. నేడు మొదటి రోజున కేసారం గ్రామం నుంచి దేవర పెట్టేను ఊరేగింపుగా తీసుకొస్తారు. నైవేధ్యం గంపలతో గుడి చుట్టు ప్రదక్షణలు చేస్తారు. రేపు స్వామివారికి బోనాలు సమర్పిస్తారు. మంగళవారం చంద్ర పట్నం, బుధవారం నెలవారం అనంతరం దేవర పెట్టేను తిరిగి కేసారం గ్రామానికి తీసుకుపెళ్తారు. గురువారం మకరణ తోరణం ఊరేగింపుతో జాతర ముగుస్తుంది. జిల్లా కలెక్టర్ జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సూర్యాపేట నుంచి 7 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆలయం వరకు ప్రత్రేక బస్సులు ఏర్పాటు చేశారు.

**పీటీసీ/సూర్యాపేట**

---------------------------

**యాడ్ జాతర**

పెద్దగట్టు జాతర సందర్భంగా ఈరోజు నుంచి 20 వ తేదీ వరకు 65 వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు కొనసాగుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్పల్లి వద్ద మళ్ళించి నల్గొండ మిర్యాలగూడ హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడకు పంపడం జరుగుతుందని తెలిపారు.

విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద మళ్ళించడం జరుగుతుందని తెలిపారు.

**(PTC-SPT)**

-------------------------------

**మైసమ్మ జాతర**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుంట అటవీ ప్రాంతంలోని గాంధారిఖిల్లా మైసమ్మ జాతరను సమగ్ర గిరిజానాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా సందర్శించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన చెప్పారు.

**పీటీసీ/మంచిర్యాల**

---------------------------

**ప్రత్యేక బస్సులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 25 నుంచి 27 వరకు జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 11 డిపోల నుంచి 778 ప్రత్యేక బస్సులు నడిపించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని, అదనపు ఛార్జీలు ఉండవని తెలిపారు. 14 ఉచిత మినీ బస్సులు

గుడి పార్కింగ్  వరకు, , అక్కడి నుంచి తిప్పాపూర్ బస్టాండు వరకు మూడు రోజుల పాటు నడిపిస్తున్నట్లు ఆయన చెప్పారు.

**(PTC-RS)**

-----------------------

**ఆస్పిరేషస్ జిల్లా**

కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆస్పిరేషన్ జిల్లాలో భాగంగా వస్తున్న నిధులకు అవసరమైన నివేదికలు తయారు చేయాలని ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి సంభందింత శాఖల అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషన్ జిల్లా కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుండి జిల్లాకు మూడు కోట్ల నిధులు రానున్నాయని, వీటితో పాఠశాల భవనాల నిర్మాణం, అంగన్వాడి భవనాల నిర్మాణం, స్కిల్డ్ యూనిట్ సెంటర్ ఏర్పాటు, మారుమూల గ్రామాలకు అంబులెన్స్ సర్వీస్, అనిమల్ బర్త్ సెంటర్, గురుకుల పాఠశాలలలో మంచినీరు అందించేందుకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనుల అంచనాలతో నివేదిక రూపొందించాలని ఆయన పేర్కొన్నారు.

**(PTC-ASFB)**

---------------------------

**నక్ష సర్వే**

దేశంలోనే తొలిసారి గా పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నక్ష సర్వేను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు హెలికాప్టర్ సాయంతో లాండ్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం పట్టణంలో తిరుగుతూ అధునాతన డ్రోన్ కెమెరాలతో నమూనాలను సేకరించారు. దీని ద్వార పట్టణ సమగ్ర నక్ష సర్వే ప్రాజెక్టు రూపొందిస్తారని మున్సిపల్ కమిషనర్ యూసుప్ తెలిపారు.

**(PTC-NLG)**

-----------------------------

**మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ అటవీ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షన కోసం అటవీ శాఖ ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అంతర్రాష్ట్ర వాహనాలకు పన్ను వసూలు చేయనున్నట్లు ఎఫ్ఆర్ఓ శివకుమార్ తెలిపారు. అయితే స్థానిక గ్రామాల వాహనాలకు పన్ను మినహాయింపు ఉంటుందని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలతో పాటు కమర్షియల్ వాహనాలకు మాత్రమే పన్ను వసూలు చేస్తామని వివరించారు.

**పీటీసీ/మంచిర్యాల**

----------------------------

**బర్డ్ ఫ్లూ - నిర్మల్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకలేదని జిల్లా పశు వైద్యాధికారి బాలిగ్ అహ్మద్ తెలిపారు. దీనిపై పౌల్ట్రీ ఫామ్ యజమానులకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు.

**(PTC-NIRMAL)**

-------------------------------

**రైల్వే పరిహారం**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో నిన్న జరిగిన తొక్కిసలాటలో మరణించిన 18 మంది కుటుంబాలకు రైల్వే నష్టపరిహారం ప్రకటించింది. ప్రాణాలు కోల్పోయినవారికి ఒక్కక్కరికి 10 లక్షల రూపాయల చొప్పున సహాయాన్ని అందిస్తామని తెలిపింది. తీవ్రంగా గాయపడిన వారికి రెండున్నర లక్షల రూపాయల చొప్పున, గాయపడినవారికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు. మరోవైపు తొక్కిసలాట ఘటనపై విచారణ జరిపేందుకు రైల్వే శాఖ ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది.

**NSD**

-----------------------------------